ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
శనివారం 27 జనవరి 2024


జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పన చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య


పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

# ప్రజా పాలనలో పారదర్శకత



- అన్ని వర్గాలకు సామాజిక న్యాయం
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ ప్రావీణ్య ప్రగతి నివేదిక
- ఖుష్‌మహల్ మైదానంలో ఘనంగా గణతంత్ర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రభుత్వ స్టాల్స్ సందర్శించిన కలెక్టర్
- పోలీసుల గౌరవ వందనం, జాతీయ జెండా ఆవిష్కరణ
- ఉత్తములకు ప్రశంసా పత్రాల పంపిణీ

వరంగల్ కలెక్టరేట్/ఖిలావరంగల్, జనవరి 26: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలనలో పారదర్శకంగా వ్యవహరిస్తోందని, సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని కలెక్టర్ పి.ప్రావీణ్య వెల్లడించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఖిలావరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ద్వారా సమగ్ర అభివృద్ధికి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో టీఎస్ ఆర్టీసీ 57 సిటీ బస్సులు, 471 పల్లె వెలుగు, 213 ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో పథకం అమలవుతూ మహిళలందరికీ ఉచితంగా ఈ పథకం సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

## పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ..

రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలందరి ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రతీ లబ్ధిదారుడికి రూ.10లక్షల విలువైన వైద్య ఆరోగ్య సేవలు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 2,66,678 ఆరోగ్య శ్రీ కార్డులు ఉన్నాయని జిల్లాలో 25 ప్రభుత్వ, 12 ప్రైవేటు ఆస్పత్రుల్లో 14,724 మందికి రూ. 53 కోట్లతో చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో జిల్లాలో 2,89,960 దరఖాస్తులు స్వీకరించి వాటిని కంప్యూటరీకరణ చేయడం జరిగిందన్నారు. జాతీయ ఉపాధి హామీ ఈపథకం ద్వారా ఈఏడాది 69,497 మంది కూలీలకు 15 లక్షల పనిదినాలను కల్పించి రూ.26 కోట్లను కూలీలకు వేతనంగా అందించామన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆసరాగా 2,66,679 మంది లబ్ధిదారులకు 509 రేషన్ షాపుల ద్వారా ప్రతీ నెల 49,782 క్వింటాళ్ల బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నారు.

## నీటి పారుదల శాఖలో..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా ఖరీఫ్, రబీ సీజన్‌లో స్టేజ్ -1 ద్వారా కాకతీయ కాలువ ద్వారా 70,379 ఎకరాలకు, స్టేజ్-2 ద్వారా 22,045 ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామన్నారు. పాకల చెరువు ద్వారా 18,193 ఎకరాలకు సాగునీరు, చిన్ననీటి పారుదల శాఖ ద్వారా 815 చెరువుల కింద 65695 ఎకరాలకు ఖరీఫ్ పంటకు, రబీ పంటకు 45 వేల ఎకరాలకు సాగునీరు అందించి రూ. 14 కోట్ల 85 ల క్షలతో 8 చెక్ డ్యాంలు నిర్మించడం జరిగింది.

## వైద్య, ఆరోగ్య శాఖ..

జిల్లాలోని 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎంజీఎం, సీకేఎం, ఆర్‌ఈహెచ్, సీహెచ్‌సీలు వర్ధన్నపేట, నర్సంపేటతోపాటు 118 ఆరోగ్య ఉప కేంద్రాలు, 82 పల్లె దవాఖానాల ద్వారా ప్రతీ రోజు 4 లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని, 8683 మంది రోగులకు 108 ద్వారా సేవలు, 8361 మందికి 102 ద్వారా సేవలు, 8131 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు, 3660 ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగాయి.


విద్యార్థుల నృత్య ప్రదర్శన

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మధ్యకోటలోని గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంఘటనం ఒక యజ్ఞం పాటకు డాన్స్ ఆకట్టుకుంది. జెడ్‌ఎంఎస్ ఎలిమెంటరీ స్కూల్ వరంగల్ విద్యార్థులు ఆకాశ్‌కా తారా ఇండియా పాట, కేజీబీవీ గీసుగొండ పాఠశాల విద్యార్థులు హమ్ ఇండియా వాలా అనే పాటకు డాన్స్‌లు చేశారు. కేజీబీవీ చెన్నారావుపేట పాఠశాల విద్యార్థులు రాదురా ఏ విజయం నీ కోసం నృత్య ప్రదర్శన చేశారు. టీఎస్‌ఎంఎస్ వంచనగిరి, గీసుకొండ మండల పాఠశాల చిన్నారులు ఏ దేశ్ యేం జవానో కా అనే దేశభక్తి గీతానికి డాన్స్ అదుర్స్ అనిపించింది.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ), వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన పత్తి, మిర్చి, వరి, చిరుధాన్యాలు, పండ్లు, ఆహార పదార్థాలు, వస్తువులు, అటవీ, పట్టుపురుగులు, చేనేత వస్త్రాలు, వస్తువులను ప్రదర్శించారు. మహిళా గ్రూపుల వారు హోంనీడ్స్ తెలంగాణ వంటకాలు, చేతివంటలు, పచ్చళ్లను ప్రదర్శించారు.

## ఎంజీఎం ఆస్పత్రి..

ఎంజీఎం ఆస్పత్రిలో నూతన పరికరాలను, క్లీనిక్‌లను ఏర్పాటు చేసి కొత్త విధానాలు అమలుపరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందని కలెక్టర్ అన్నారు. వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంజీఎం ఆస్పత్రికి ప్లాటినం స్టేటస్ ఇవ్వడం జరిగిందన్నారు. రూ. 12కోట్లతో ఎంఆర్‌ఐ స్కానింగ్ మిషన్ ఏర్పాటు, చిన్నారులకు డయబెటిక్ వార్డు పరీక్షలతోపాటు బైపాస్ సర్జరీలు, స్టంట్లు, యాంజీయోగ్రాం, డయాలసిస్ సేవలతోపాటు సర్జరీలు, వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఓపీల ద్వారా సేవలందిస్తున్నామని తెలిపారు. అలాగే, నగరంలో రూ.80 కోట్ల వ్యయంతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టులలో 919 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, విద్యాసేవలు అందించడం జరుగుతుంది.

## విద్యాశాఖలో..

జిల్లాలో 645 ప్రభుత్వ పాఠశాలలు, ఆరు ఆదర్శ పాఠశాలలు, 10 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 1,29,070 విద్యార్థులకు ప్రభుత్వం రూపొందించిన మెను ప్రకారం సన్నబియ్యం, గుడ్లు, వెజిటేబుల్ బిర్యాని పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. విద్యాసంవత్సరంలో 2,94,062 పాఠ్య పుస్తకాలు అందజేశామని, తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అక్షరాస్యత సంఖ్య సామర్థ్యాలను సాధించుటకు 1,510 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎస్సెస్సీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంతో పాటు రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామీగా నిలుపుటకు కృషి చేస్తున్నామన్నారు.

## మునిసిపల్ శాఖ..

వరంగల్ నగర మునిసిపాలిటీ ఆధ్వర్యంలో సాధారణ నిధుల కింద 2014 నుంచి రూ. 346కోట్లతో 3,234 అభివృద్ధి పనులు చేపట్టగా 2880పనులు పూర్తయ్యాయని కలెక్టర్‌ప్రావీణ్య వెల్లడించారు. 124 పనులు పురోగతి దశలో ఉన్నాయన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో దేశ వ్యాప్తంగా 4416 పట్టణాల పోటీలలో వరంగల్ 101వ స్థానంలో నిలిచిందన్నారు. నర్సంపేట నియోజకవర్గం పరిధిలో రూ.93కోట్లతో, వర్ధన్నపేట మునిసిపాలిటీలో రూ.39కోట్లతో అభివృద్ధి పనులు

మిగతా 8వ పేజీలో..

# ఓటమి గెలుపునకు నాందిగా తీసుకోవాలి: రేవూరి

గీసుగొండ, జనవరి 26: క్రీడల్లో ఓటమిని గెలుపునకు నాందిగా తీసుకొని మరింత కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. 15వ డివిజన్ మొగిలిచర్లలో అల్లం బాలకిశోర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నేతాజీ సర్వీస్ టీం వారం రోజులుగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన మొగిలిచర్ల జట్టుకు ఎమ్మెల్యే ట్రోఫీ, బహుమతులను శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కొమ్ము శ్రీకాంత్, కేదాసి మోహన్, ఎన్ఎస్‌టీ ప్రతినిధులు మొగసాని శంకర్, బరుపటి రాజు, హరీష్, వెంకటేష్, సాయి, శివ, విజయ్ సంతోష్ పాల్గొన్నారు. అనంతరం మరియపురంలో కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి స్వంత ఖర్చులతో చర్చిలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను రేవూరి ప్రారంభించారు. ఎంపీపీ భీమగాని సౌజన్య, స్థానిక సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, అల్లం మర్రెడ్డి, అల్లం చెన్నపురెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అనంతరం మచ్చాపూర్ వద్ద గల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు బాల కిశోర్‌రెడ్డి అందించిన దుప్పట్లు, పరీక్షాప్యాడ్‌లు, నోట్ బుక్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ సౌజన్య, ఎంపీటీసీ గోపాల్ పాల్గొన్నారు.


క్రీడాకారులకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

# క్యాంపు రాజకీయాలు

- చైర్‌పర్సన్‌కు మద్దతుగా నిలిచిన నలుగురు కౌన్సిలర్లు
- చైర్మన్‌కు మద్దతుగా చైర్మన్‌తో కలిసి క్యాంపునకు తరలిన ఇద్దరు కౌన్సిలర్లు
- మలుపు తిరుగుతున్న నర్సంపేట మునిసిపాలిటీ వ్యవహారం




నర్సంపేట, జనవరి 26 : నర్సంపేట మునిసిపాలిటీ రాజకీయం రసవత్త రంగా మారుతోంది. చైర్‌పర్సన్ గుంటి రజనీపై అవిశ్వాసం ప్రకటించిన బీఆర్ఎస్‌కు చెందిన 13మంది కౌన్సిలర్లు క్యాంపునకు తరలివెళ్లడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. చైర్‌పర్సన్‌ను రక్షించుకొని ఆమె తిరిగి చైర్‌పర్సన్‌గా కొనసాగడానికి నలుగురు కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లడానికి నిర్ణయించుకున్నట్లు సమాచారం. చైర్‌పర్సన్ గుంటి రజనితోపాటు 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి, 12వ వార్డు కౌన్సిలర్ ఎండి. మహబూబ్ పాషా శుక్రవారం రాత్రి నర్సంపేట నుంచి క్యాంపునకు తరలివెళ్లారు. వీరు బొంబాయి లేదా బెంగళూరుకు తరలివెళ్లనున్నట్లు తెలిసింది. చైర్‌పర్సన్‌ను పదవీ నుంచి తొలగించి మరొకరిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి 13మంది కౌన్సిలర్లు గత కొన్ని నెలలుగా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మూడు, నాలుగు నెలల క్రితం చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రకటించడం కోసం హైదరాబాద్ క్యాంపునకు వెళ్లి వచ్చిన విషయం విదితమే. అప్పుడు అవిశ్వాసం ప్రకటించేందుకు అవకాశాలు ప్రస్తుత జనవరి 31వరకు లేవని తెలిసి వారు తిరిగివచ్చారు. ఇదే 13 మంది చైర్‌పర్సన్‌పై అవిశ్వాస ప్రకటించడం కోసం ఎనికలు ముగిసిన తర్వాత బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అవిశ్వాసం వద్దని మరోసారి మాట్లాడుదామని సర్ది చెప్పారు. సుదర్శన్‌రెడ్డికి సమాచారం ఇవ్వకుండా ఈనెల 2న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఇచ్చివచ్చారు. మొదటి నుంచి చైర్‌పర్సన్ మినహాయించి మరో నలుగురు అవిశ్వాసం ప్రకటించడాన్ని వ్యతి రేకిస్తూ మాజీ ఎమ్మెల్యే సూచనకు కట్టుబడి ఉన్నారు. అవిశ్వాసం ప్రకటించిన 13 మంది కౌన్సిలర్లు తమ తోటి కౌన్సిలర్లను కలిసి అవిశ్వాసానికి సహకరించాలని కోరినా వారు నిరాకరిస్తూ వస్తున్నారు. దీంతో అవిశ్వాసం వీగిపోతుందేమోనని లోలోన కౌన్సిలర్లు ఆందోళన చెందుతూ ఈనెల 30న జరిగే అవిశ్వాస సమావేశానికి వచ్చి మద్దతు ఇస్తారని విశ్వసిస్తున్నారు.

## క్యాంపునకు తరలిన కౌన్సిలర్లు

చైర్‌పర్సన్‌పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన 13 మంది అవిశ్వాసం ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ చైర్‌పర్సన్ పదవి కోల్పోకుండా ఉండేందుకు చైర్‌పర్సన్‌తో కలిసి నలుగురు కౌన్సిలర్లలో ఇద్దరు కౌన్సిలర్లు దార్ల రమాదేవి, ఎండి.మహబూబ్‌పాషా శుక్రవారం క్యాంపునకు తరలివెళ్లడంతో క్యాంప్ రాజకీయం వేడెక్కుతోంది. మరో ఇద్దరిలో 9వ వార్డు మహిళా కౌన్సిలర్ తన భర్తతో కలిసి రెండు రోజుల తర్వాత క్యాంపునకు వెళ్లనున్నారని, మరో మహిళా కౌన్సిలర్ స్థానికంగా ఉండి అవిశ్వాస సమావేశానికి దూరంగా ఉంటారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

మునిసిపాలిటీలో 24 వార్డులకు 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 18మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉండగా నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. 18 మందిలో 13మంది చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రకటించి అవిశ్వాసం నెగ్గించుకోవడానికి పావులు కదుపుతున్నారు. చైర్‌పర్సన్‌తో సహా ఐదుగురు అవిశ్వాసాన్ని వ్యతిరేకిస్తుండడం రెండు పక్షాలు క్యాంప్ రాజకీయాలకు తెరలేపడంతో మునిసిపాలిటీ రాజకీయం రసవత్తరంగా మారింది. అవిశ్వాసం నెగ్గించుకోవడానికి కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్ల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నాలను అవిశ్వాసం ప్రకటించిన కౌన్సిలర్లు చేస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉండాలని సూచించినట్లు సమాచారం. చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రకటించిన 13మంది కౌన్సిలర్లలో కొందరు మళ్లీ క్యాంపునకు వెలుదామని, మరి కొందరు క్యాంపునకు వెళ్లకుండా స్థానికంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

# గణతంత్ర వేడుకల్లో విషాదం

- ములుగులో విద్యుదాఘాతంతో ఇద్దరు యువకుల దుర్మరణం
- జెండా గద్దెపై పైపు అమర్చుతుండగా ప్రమాదం


అంజిత్(ఫైల్)


విజయ్(ఫైల్)

ములుగు, జనవరి 26: గణతంత్ర వేడుకల్లో ఊహించని విధంగా విద్యుదాఘాతానికి గురై ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వివరాలిలా ఉన్నాయి. జిల్లాకేంద్రంలోని శివాలయం(నగరేశ్వరస్వామి దేవాలయం) ఎదుట ప్రతీ ఏడులాగే గణతంత్ర వేడుకలు జరిపేందుకు స్థానిక యువకులు ఏర్పాట్లు చేశారు. పరిసరాలలో భారతదేశ చిత్రపటాన్ని వేశారు. చుట్టూ తోరణాలు కట్టారు. ఉదయం 9.20గంటల సమయంలో జాతీయ జెండా కట్టిన ఇనుప పైపును గద్దెపై అమర్చే క్రమంలో పైనున్న 11కేవీ విద్యుత్ వైర్లకు తగిలింది. దీంతో ఆ పైపును పట్టుకున్న ల్యాడ విజయ్, బోడ అంజిత్, బోడ కల్యాణ్ చక్రవర్తి షాక్‌కు గురై కిందపడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. అప్పటికే అంజిత్(36) మృతిచెందగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న విజయ్(25)కు సీపీఆర్ చేసిన వైద్యులు కాపాడే ప్రయత్నం చేశారు. కొద్దిసేపటికే ఆయన కూడా మృతిచెందాడు. తీవ్రంగా గాయపడ్డ కల్యాణ్ చక్రవర్తికి ప్రథమ చికిత్స చేయడంతో కోలుకున్నాడు. మెరుగైన వైద్యం కోసం అతడిని కటుంబసభ్యులు హనుమకొండకు తరలించారు.

కాగా, మృతులిద్దరూ నిరుపేద దళిత కుటుంబానికి చెందినవారు. అంజిత్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. గృహనిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేసే అంజిత్ రోజువారి కూలీ డబ్బులతో భార్యా పిల్లలను పోషించుకుంటున్నాడు. అవివాహితుడైన విజయ్ స్థానికంగా ఓ కూల్‌డ్రింక్ డీలర్ వద్ద పనిచేస్తున్నారు. కొద్ది క్షణాల కిందటివరకు తమ కళ్లెదుటే ఉన్న వారు విగతజీవులుగా మారడంతో కుటుంబ సభ్యులు, కాలనీవాసులు బోరున విలపించారు. కుటుంబ పెద్ద మరణించడంతో తాను, ముగ్గురు పిల్లలం అనాథలయ్యామని అంజిత్ భార్య లావణ్య రోదించింది. వృద్ధాప్యంలో ఉన్న తమను చూసుకుంటున్న ఒక్కగానొక్క కొడుకు కానరాని లోకాలకు వెళ్లాడంటూ విజయ్ తల్లిదండ్రులు లక్ష్మి-శంకర్ కన్నీరు పెట్టుకున్నారు. కాగా, మంత్రి సీతక్క ఏరియా ఆస్పత్రికి వచ్చి మృతదేహాలను సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. తక్షణ సాయంగా ప్రభుత్వం తరపున రూ.10వేల చొప్పున ఆర్థికసాయం, రూ .5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తెలిపారు.

# మహా జాతరకు సకల ఏర్పాట్లు

- ఈ నెలాఖరులోగా పనులు పూర్తవుతాయి
- మేడారంలో మంత్రి సీతక్క
- పనుల పురోగతి పరిశీలన
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశం


మేడారంలో పనులను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క

మేడారం, జనవరి 26: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క తాడ్వాయి మండలం మేడారంలో శుక్రవారం పర్యటించారు. ఆకస్మికంగా వచ్చి పనుల నాణ్యత ప్రమాణాలు, పురోగతిని తనిఖీ చేశారు. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజులపాటు జరిగే సమ్మక్క సారలమ్మల మహాజాతరకు వచ్చే భక్తకోటికి సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూ.75కోట్లు మంజూరు చేసింది. పలు శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి సీతక్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని తిరిగి పరిశీలించారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్ పలు శాఖల అధికారులతో కలిసి పర్యటించిన మంత్రి.. పనులను గడువులోగా పూర్తి చేయాలన్నారు. శాశ్వత, తాత్కాలిక ఏర్పాట్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఈ నెలాఖరులో పూర్తిచేయాలని సూచించారు. ముందస్తుగా వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.

ఈసందర్భంగా ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు, రహదారుల నిర్మాణ పనులు, హరిత హోటల్ మరమ్మతులు, జంపన్నవాగు ఇసుక చదును, ఊట బావుల పూడికతీత, స్నానఘట్టాలపై బాతింగ్ గాడ్స్, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్, కొత్తూరు సమీపంలోని తాత్కాలిక మరుగుదొడ్లు, స్థూపంరోడ్, కన్నెపల్లి గ్రామంలోని సారలమ్మ దేవాలయం పరిసరాలు పరిశీలించారు. పూజారి కాక రంజిత్ దేవాలయ సమీపంలో మరుగుదొడ్లు, తాగునీరు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. వెంటనే అధికారులను మంత్రి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అనంతరం మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75కోట్లు మంజూరు చేసిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అన్నారు. ముందస్తుగా వస్తున్న భక్తులకు ఇ బ్బందులు కలుగకుండా ముందస్తు సౌకర్యా లు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల చివరిలోపు జాతర పనులు పూర్తవుతాయని తెలియజేశారు. ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఈవో రాజేంద్రం, డీపీవో వెంకయ్య, ఇంజనీరింగ్ అధికారులు అజయ్ కుమార్, డీఎస్పీ రవీందర్ పాల్గొన్నారు.


గద్దెల వద్ద భక్తుల రద్దీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

## జోరుగా ముందస్తు మొక్కులు

మేడారం, జనవరి 26: తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శుక్రవారం మేడారం తరలివచ్చారు. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజుల పాటు ఆదివాసీల ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మలకు మహా జాతర ఘనంగా జరగనుంది. ముందస్తుగా మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు తల్లుల గద్దెలకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ మేడారంలో పర్యటించి సౌకర్యాలను పరిశీలించారు. ముందస్తుగా వస్తున్న భక్తులకు కలిగే సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు వైద్యసేవలు అందించకుండా టీటీడీ కల్యాణ మండపంలోని వైద్య శిబిరం మూసివుండడంతో అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్యకు ఫోన్‌చేసి కారణాలు అడిగారు. బుధ, గురు, ఆదివారాల్లో వైద్యసేవలు అందిస్తున్నామని డీఎంహెచ్‌వో సమాధానం చెప్పడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు అధికంగా మేడారం వచ్చారని, వారికి ఉచిత వైద్య సేవలు వెంటనే కల్పించాలని ఆదేశించారు. అనంతరం గంట వ్యవధిలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. కాగా, మేడారం మహాజాతరకు తరలివచ్చే భక్తులకు సౌకర్యాల్లో భాగంగా జంపన్నవాగు జంట వంతెనలకు ఇరువైపులా రైలింగ్ పనులు ఆర్అండ్‌బీ శాఖ అధికారులు శుక్రవారం ప్రారంభించారు. భక్తులు వాగులోకి తొంగి చూస్తూ పడిపోకుండా ఎత్తుగా నిర్మిస్తున్నారు.

# ఇంటర్ సిటీకి హాల్టింగ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నెక్కొండ, జనవరి 26 : ఈనెల 30 నుంచి ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నెక్కొండ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఇచ్చినట్లు రైల్వే అధికారులు శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈనెల 22న నెక్కొండలో 'ఆగని రైళ్లు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. సికింద్రాబాద్-గుంటూరు (12706) వెళ్లే రైలు నెక్కొండ స్టేషన్‌కు ఉదయం 10.24 గంటలకు చేరుకుని ఉదయం 10.25 గంటలకు బయలు దేరుతుందని, అలాగే గుంటూరు- సికింద్రాబాద్ (12705) వెళ్లే రైలు సాయంత్రం 6.34 గంటలకు నెక్కొండకు చేరుకుని సాయంత్రం 6-35 గంటలకు బయలుదేరుతుందన్నారు. నెక్కొండలో చాలా కాలం తర్వాత ఒక ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడంపై మండలా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అలాగే, మిగతా రైళ్లకు సైతం హాల్టింగ్ ఇవ్వాలని కోరుతున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

# గుడుంబాను అడ్డుకుంటే కేసులు పెడతారా?

## ఎక్సైజ్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్

హనుమకొండక్రైం, జనవరి 26: ఎక్సైజ్‌శాఖలో విధుల్లో భాగంగా తాము ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని గుడుంబాను నియంత్రించేందుకు కట్టుదిట్టం చేస్తే తమ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు తమసిబ్బందిపైనే పోలీసు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రొహిబిషన్ అండర్ ఎక్సైజ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. గీసుగొండ మండలం జాన్‌పాక గ్రామానికి చెందిన తేజావత్ బుజ్జి చేసిన ఆరోపణలపై శుక్రవారం హనుమకొండ ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తేజావత్ బుజ్జిపై దాడి చేసినట్టు చేసిన ఆరోపణల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. గుడుంబాను విక్రయించకూడదని హెచ్చరించినందుకు కక్షగట్టి తన ఇన్‌స్పెక్టర్ రమేష్‌చందర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయడం సరైంది కాదని అన్నారు. దీనిపై పోలీసులు మరో మారు పునరాలోచించాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రామకృష్ణ, చంద్రమోహన్, రమేష్‌చందర్, శశికుమారి పాల్గొన్నారు.

# సరస్వతీ బ్యారేజి కరకట్ట నిర్మించండి

## చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్



మ్యాపు ద్వారా ఎమ్మెల్యే వివేక్‌కు వివరిస్తున్న ఈఎన్‌సీ

మహదేవపూర్, జనవరి 26: కాళేశ్వరం ప్రాజెక్టులోని సరస్వతీ బ్యారేజి వెనక వైపుకు కరకట్ట నిర్మించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సూచించారు. శుక్రవారం చెన్నూరు నియోజక వర్గానికి సంబంధించిన రైతులతో కలిసి ఆయన సరస్వతీ బ్యారేజిని సందర్శించారు. బ్యారేజిని నిర్మించినప్పటి నుండి ఐదు సంవత్సరాలుగా తమ భూములు ముంపుకు గురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రైతులతో కలిసి ఆయన సరస్వతీ బ్యారేజి వద్దకు చేరుకొని గోదావరి పరివాహక ప్రాంతాలను సందర్శించారు. బ్యారేజి వెనుకవైపుకు సుమారు వెయ్యి ఎకరాల భూమి ముంపుకు గురవుతుందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి, అక్కడే ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సి వెంకటేశ్వర్లుకు తెలియజేశారు. తమ భూములు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఏ చర్యలు తీసుకున్నారంటూ ఎమ్మెల్యే వివేక్ ఈఎన్‌సిని ప్రశ్నించగా తాము బ్యారేజి వెనకవైపుకు 5.7 కిలోమీటర్ల మేర కరకట్ట నిర్మించేందుకు ప్రపోజల్ పంపించామని, అయితే అప్పుడున్న ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ఆ పనులు మొదలుకాలేదని వివరించారు. దీనికోసం 132 కోట్లు అవసరమవుతాయని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ తాను సంబంధిత మంత్రితో, అధికారులతో మాట్లాడతానని, పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఈఎన్‌సికి సూచించారు.



కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న ప్రదీప్‌రావు

# నూతన విధానాలతో పౌల్ట్రీ రంగాన్ని ముందుకు తీసుకెళ్తా..

## నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

సుబేదారి, జనవరి 26: నూతన విధానాలతో పౌల్ట్రీ రంగాన్ని ముందుకు తీసుకెళ్తానని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. పౌల్ట్రీ పితామహుడు స్వర్గీయ డాక్టర్ బీవీ రావు 28వ వర్ధంతిని హనుమకొండ హంటర్‌రోడ్‌లోని నెక్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా అసోసియేషన్ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో బీవీ రావు స్మారకార్థం కోడిగుడ్లను పంపిణీ చేశారు. నెక్ అభివృద్ధికి బీవీరావు ఎంతో కృషి చేశారని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రదీప్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్ వరంగల్ లోకల్ కమిటీ చైర్మన్ ఆవుల చంద్రయ్య, వైస్ చైర్మన్ దండ కరుణాకర్‌రెడ్డి, నెక్ జోనల్ కమిటీ మెంబర్లు టి. సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.రమణారెడ్డి, కోశాధికారి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన స్పార్కిల్



పాటలు పాడుతున్న రామ్ మిర్యాల

హసన్‌పర్తి, జనవరి 26 : మండలంలోని అనంతసాగర్ వద్ద గల ఎస్సార్ యూనివర్సిలో శుక్రవారం రాత్రి జరిగిన సాంస్కృతిక సంబరం స్పార్కిల్-24 అలరించింది. ప్రముఖ సినీ గాయకుడు రామ్ మిరియాల పాటలతో ప్రేక్షకులను ఝుమరిపించారు. చెమ్కిల అంగిలేసీ ఓ వదినే.., పొట్టిపిల్లా..పొట్టి పిల్లా.., ఓ మాయా మాయా ఓరి మాయారే.., చిట్టీ నీన వ్వంటే లక్ష్మీ పటాసు..వంటి పాటలతో ఉర్రూతలూగించారు. మరో సినీ గాయని సింధూజ శ్రీనివాస్, పాడుతా తీయగా ఫేం శ్రీనివాస భరద్వాజల సినీ గీతాలతో ఉత్తేజపరిచారు. వీరి పాటలకు విద్యార్థులు డ్యాన్స్‌లు చేస్తూ కళాశాల ప్రాంగణం అంతా దుమ్మురేపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పౌరాణిక నాటకం ద్రౌపది వస్త్రాభరణం ఆకట్టుకుంది. జానపద గీతాల నృత్యాలతో ఉత్సాహపరిచారు. అనంతరం యూనివర్సిటీ చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి వివిధ ఈవెంట్లలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మూడు రోజుల పాటు జరిగిన స్పార్కిల్ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్లు రాజేశ్వర్‌రావు, వినూత్న, శ్రీకర్‌రెడ్డి, డీన్ ఏవీవీ సుధాకర్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# బల్దియాలో గణతంత్ర వేడుకలు



గణతంత్ర వేడుకల్లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 26: వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, కార్యక్రమాల గురించి రిజ్వాన్ తెలియచేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన బల్దియా ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. ఇటీవలే బల్దియా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసు శాఖలో..

హనుమకొండ క్రైం: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వరంగల్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంతో పాటు నగరంలోని పలు పోలీసు స్టేషన్‌లు, ఎక్సైజ్ కార్యాలయాలు, డీఐజీ కార్యాలయంలో స్థానిక పోలీసు అధికారులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం అక్కడి పోలీసు అధికారులు సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు స్వీట్లు పంచారు. తోటి సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని దేశభక్తిని చాటుకున్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయం వద్ద సీపీ అంబర్ కిశోర్ ఝా శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని సిబ్బందితో కలిసి ఆలపించారు. అనంతరం సేవా, ఉత్కృష్ట పతకాలను పొందిన పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బందికి పతకాలను సీపీ చేతుల మీదుగా అందించారు. పోలీసు సిబ్బంది పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఐపీఎస్ శుభం నాగ్, అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవయ్యతో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు పరిపాలనా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

### కేయూలో...

కేయూ క్యాంపస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కేయూ పరిపాలన భవనం ఎదుట వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వివేచన 19 వాల్యూ 1వ సంచికను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు.



కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాకు నమస్కరిస్తున్న సీపీ, పోలీసు అధికారులు





కేయూలో ప్రసంగిస్తున్న వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్



పట్టుకున్న మద్యాన్ని చూపిస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## బెల్టుషాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

హనుమకొండ క్రైం, జనవరి 26: మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలోని శాకరాసికుంటలో ఓ ఇంటిపై వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రూ.1.65లక్షల విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. శాకరాసికుంటకు చెందిన ఎనగందుల రాజు కొంతకాలంగా తన ఇంటినే అడ్డాగా చేసుకుని అక్రమ మద్యం విక్రయిస్తున్నట్టు పక్కా సమాచారం అందింది. దీంతో స్థానిక పోలీసులతో కలిసి మూకుమ్మడిగా దాడులు చేసి అక్రమమద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాజు పోలీసులను చూసి పరారయ్యాడు. ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు. పట్టుకున్న మద్యాన్ని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు.

## రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత



నిందితుడి అరెస్టు చూపిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కాజీపేట, జనవరి 26: కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలో 16 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాజీపేట రైల్వే స్టేషన్‌లో శుక్రవారం గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో తనిఖీలు చేపట్టగా ఒడిస్సాకు చెందిన సూర్యనారాయణ అనే వ్యక్తి 16 కిలోల ఎండు గంజాయితో పట్టుబడ్డారు. అతడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



మృతుడు సురేష్ (ఫైల్)

నర్సింహులపేట, జనవరి26: ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బొజ్జన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ మండలం సింగారం గ్రామానికి చెందిన చెరుకు సురేష్ (25) నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట నుంచి ట్రాక్టర్‌లో మొరం సింగారానికి తరలిస్తుండగా, క్లచ్ విరిగిపోయింది. దీంతో ట్రాక్టర్ ఇంజన్ పైకిలేచి డ్రైవర్ సురేష్‌కు తీవ్రగాయాలుకావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



నిరుపయోగంగా ఉన్న నడికూడలోని రైతు వేదిక

# ఉత్సవ విగ్రహాలుగా వేదికలు

● 18 నెలలుగా రాని నిర్వహణ నిధులు ● నిరుపయోగంగా రైతు వేదికలు ● అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారుతున్న వైనం
● కొన్నిటిపైనే దృష్టి సారించిన కొత్త ప్రభుత్వం ● దృశ్య, శ్రవణ కేంద్రాలుగా మార్పునకు చర్యలు

"రైతు వేదికల పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. కొత్త ప్రభుత్వం వీటిని ఏం చేస్తుందనేది కూడా తెలియడం లేదు. గత ప్రభుత్వం వీటిని అట్టహాసంగా ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణ విషయంలో పట్టించుకోక పోవడంతో అవి అన్నీ నిరుపయోగంగా మారాయి. రైతు వేదికల నిర్వహణకు నిధులు ఇవ్వడం నిలిపివేయడంతో వాటి ఆలనాపాలనా చూసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారాయి. దాదాపు 18 నెలలుగా నిధులు మంజూరు కాకపోవడంతో ఏం చేయాలో తెలియక పాట్లు పడుతున్నామని ఏఈవోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా వీటిని పట్టించుకుంటుందని రైతులు భావించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు వేదికల పరిస్థితిపై ప్రత్యేక కథనం."

హనుమకొండ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన రైతు వేదికలు నిరుపయోగంగా తయారయ్యాయి. ఈ భవనాల నిర్మాణం పూర్తయినా అధికారులు వీటిని పూర్తి స్థాయిలో వినియోగించడం లేదు. చాలాచోట్ల భవనాలకు తాళాలు వేసి కనిపిస్తున్నాయి. పలుచోట్ల మరికొన్ని చోట్ల మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం లేదన్న సాకుతో వాటిని నిరుపయోగంగా ఉంచుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదట్లో ఈ రైతు వేదికలపై దృష్టి సారించింది. వీటిలో కొన్నిటిని ఎంపిక చేసి వీటిని రైతులకు శిక్షణ ఇవ్వడానికి దృశ్య, శ్రవణ కేంద్రాలుగా మార్చాలని నిర్ణయించింది. కానీ ఇంకా పూర్తిగా కార్యరూపం దాల్చలేదు.

### ఆర్భాటంగా..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతీ ఐదువేల ఎకరాలకు ఒక క్లస్టర్‌గా ఆరు జిల్లాలు - హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మొత్తం 515 రైతు వేదికలను నిర్మించారు. ఇందుకు రూ.113కోట్లను వెచ్చించారు. ఒక్కో రైతు వేదికకు ప్రభుత్వం రూ.22 లక్షలను ఖర్చు చేశారు. ఈ మొత్తంలో రూ.10లక్షలను ఉపాధి హామీ పథకం నిధుల కింద సమకూర్చగా, మిగతా రూ.12లక్షలను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. రైతు వేదికలలో ఏఈవో, రైతు వేదిక కోఆర్డినేటర్లకు ఒక్కొక్కటి చొప్పున చాంబర్, 200 మంది రైతులు కూర్చునేందుకు వీలుగా సమావేశ మందిరం, రిసెప్షన్, రెండు మరుగుదొడ్లు నిర్మించేలా డిజైన్ చేశారు. ఒక్కో వేదిక కోసం కనీసం అర ఎకరం, భూమి లభ్యత ఉన్న చోట ఎకరం ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైతు వేదిక తొలి భవనాన్ని జనగామ జిల్లా కొడకండ్లలో 2020 అక్టోబర్ 31న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అట్టహాసంగా ప్రారంభించారు.

### నిర్వహణ భారం

రైతు వేదికల ప్రారంభ సమయంలో ప్రభుత్వం నెలకు రూ.9వేల చొప్పున విడుదల చేయడంతో నిర్వహణ సవ్యంగా సాగింది. ప్రభుత్వం ఇచ్చిన ఈ రూ.9వేలలో పరిశుభ్రతో కోసం రూ.3వేలు, శిక్షణ ఖర్చుల కింద రూ.2,500, స్టేషనరీకి రూ.వెయ్యి, విద్యుత్‌చార్జీల కోసం రూ.వెయ్యి మరమ్మతులకు రూ.వెయ్యి, తాగునీటికి రూ.500 ఖర్చు చేసేవారు. అయితే గతంలో వేదికలను శుభ్రం చేసేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వారు సైతం వేతనాలు ఇవ్వకపోవడంతో పనులకు రావడం లేదు. పలుచోట్ల ఏఈవోలే కొంత మొత్తాన్ని భరిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో నెలకు రెండుసార్లు పంచాయతీ సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. నిర్వహణకు నిధులు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో నిరుపయోగంగా ఉన్నాయి.

### అసాంఘిక శక్తులకు అడ్డా..

రైతు వేదికల వద్ద భద్రత లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. రాత్రివేళ కనీసం కాపలాదారులు లేక వాటి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ సమావేశాల నిర్వహణ కోసం ఫర్నిచర్‌ను ఏర్పాటు చేశారు. భద్రత లేకపోవడంతో ఎప్పుడేమి జరుగుతోందనని ఏఈవోలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతీ నెలా నిధులు కేటాయించడంతోపాటు కాపలాదారులను నియమించాల్సిన అవసరం ఉంది.

### దృశ్య, శ్రవణ కేంద్రాలు

బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రైతు వేదికల్లో కొన్నిటిని వాడుకలోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించుకున్నది. ఎంపిక చేసిన కొన్ని వేదికలను వ్యవసాయంలో రైతులకు శిక్షణ ఇవ్వడానికి దృశ్య, శ్రవణ కేంద్రాలు తీర్చిదిద్దాలని భావించింది. ప్రయోగాత్మకంగా మొదట రాష్ట్రవ్యాప్తంగా 32 రైతు వేదికలను ఇందుకోసం ఎంపిక చేసింది. ఇందులో పరకాల వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న రైతు వేదిక ఒకటి. కానీ తర్వాత నియోజకవర్గానికి ఒకటి చొప్పున వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించింది. దీనితో పలివేల్పులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి పలివేల్పుల లో ఉన్న రైతు వేదికను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. పరకాల రైతు వేదికకు దృశ్య, శ్రవణ పరకరాలు మాత్రం వచ్చాయి. సంక్రాంతి పండుగ రోజున అంటే ఈనెల 15న ఈ కేంద్రాలకు ప్రారంభోత్సవం జరుగాల్సి ఉండింది. ఎందుకో ఆ కార్యక్రమం వాయిదా పడింది.

### మిగతా వాటి పరిస్థితి ఏమిటి?

కొన్నిటి రైతు వేదికలను మాత్రమే దృశ్య, శ్రవణ కేంద్రాలుగా మార్చితే మిగతావాటి పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. తర్వాతకాలంలో వీటిని కూడా దృశ్య శ్రవణ కేంద్రాలుగా మార్చుతుందా? లేక ఇంతటితోనే సరిపెట్టుకుంటుందా? అన్నదానిపై స్పష్టత లేదు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతమైతేనే మిగతా రైతు వేదికలను కొత్త ప్రభుత్వం పట్టించుకునేట్టు కనిపిస్తుంది. లేదంటే వాటి పరిస్థితి అయోమయమే. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రైతు వేదికలను వినియోగంలోకి తీసుకు రావాలని రైతులు, ఏఈవోలు కోరుతున్నారు. సీజన్లలో రైతులకు పంటలపై తగిన శిక్షణ ఇవ్వడానికి వీలుగా కనీసం నిర్వహణ ఖర్చులైన ఇవ్వాలని వారు కోరుతున్నారు. రైతు వేదికల్లో కనీసం ఒక స్వీపరును, వాచ్‌మెన్ అయినా నియమించాలని కోరుతున్నారు. లేకుంటే అవి క్రమంగా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకునే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులోని వస్తువులు దొంగలపాలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



కాలిన గాయాలతో సతీష్

## యజమాని తిట్టాడని ఆత్మహత్యాయత్నం

మేడారం, జనవరి 26: యజమాని తిట్టాడని పెట్రోల్ పోసుకొని యువకుడు నిప్పంటించుకున్న ఘటన తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతల గద్దెల ముఖద్వారం ఎదుట శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా ఊరుగొండకు చెందిన మేడిపల్లి సతీష్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా వరంగల్ జిల్లా కరీమాబాద్‌లోని ఆర్ముఖ బార్‌లో పని చేస్తున్నాడు. శుక్రవారం మేడారం వనదేవతల దర్శనానికి బార్ యజమాని, సతీష్‌తో పాటుగా సహ పనివారిని తీసుకువచ్చారు. వనదేవతల దర్శనం అనంతరం భోజనాల సమయంలో యజమాని మందలించడంతో సమ్మక్క సారలమ్మల దేవస్థానం ప్రధాన ద్వారం ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. స్థానికులు మంటలు ఆర్పి ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా సతీష్ శరీరం 80 శాతం కాలిపోయిందని డాక్టర్లు తెలిపారు. విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన ప్రైవేట్ పాఠశాల బస్సు



డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

వెంకటాపూర్ (రామప్ప), జనవరి 26: ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు సైడ్ డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన సంఘటన మండలంలోని రామాంజాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే...భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రానికి చెందిన నారాయణ హైస్కూల్‌కు చెందిన బస్సు 20మంది విద్యార్థులను ఎక్కించుకుని మండలకేంద్రం వైపు ప్రయాణమైంది. ఈక్రమంలో బస్సు నడుపుతున్న డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో రామాంజాపూర్‌కు చేరుకోగానే అదుపుతప్పి సైడ్ డ్రెయినేజీలోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టబోయి ఆగిపోయింది. డ్రైవర్ మద్యంమత్తులో ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కాగా, ఈసంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



ఐటీడీఏ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పీవో అంకిత్

# గిరిజనుల అభివృద్ధే ఐటీడీఏ ధ్యేయం

గణతంత్ర దినోత్సవంలో ప్రాజెక్టు అధికారి అంకిత్

ఏటూరునాగారం రూరల్, జనవరి 26: ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తూ వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంతో ఐటీడీఏ కృషి చేస్తోందని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐటీడీఏ జరిగిన వేడుకల్లో ఐటీడీఏ పీవో పాల్గొని పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల కార్యక్రమాలను సకాలంలో అమలు చేస్తూ వారి అభ్యున్నతికి పాటు పడుతున్నట్లు పీవో తెలిపారు. వచ్చే నెలలో జరగనున్న మేడారం మహాజాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని, 21శాఖల ద్వారా రూ. 75కోట్లతో మేడారంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పీవో తెలిపారు.

### విద్యా విభాగం

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మొత్తం 25,572 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పదో తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేశామని, రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను సంసిద్ధం చేస్తున్నామని పీవో తెలిపారు.

### వైద్య విభాగం

ఐటీడీఏ పరిధిలో ఒక జిల్లా ఆస్పత్రి, మూడు సామాజిక ఆస్పత్రులు, 22ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 122 ఉప ఆరోగ్య కేంద్రాలున్నాయని, వానాకాలంలో దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశమున్నా 174 ఏజెన్సీ గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో దోమ తెరల పంపిణీతోపాటు దోమల మందును పిచికారి చేసి రోగాలను అరికట్టామన్నారు. ఎంసీహెచ్ ఎపిడమిక్ స్కీం ద్వారా ఏప్రిల్ 2023 నుంచి డిసెంబరు 2023 వరకు 1473 మెడికల్ క్యాంపులు నిర్వహించి 69,492 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పీవో తెలిపారు. మూడు ఉచిత అంబులెన్స్ పథకం ద్వారా ఇప్పటి వరకు 3,973మందికి ఉచితంగా వైద్యసేవలందించమన్నారు. 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలను గుర్తించి వారికి న్యూట్రీషన్‌కిట్లను ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

### ఇంజనీరింగ్ విభాగం

ఎడ్యుకేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆర్టిక్ 275 కింద గిరిజన భవనాలు, బీటీ రోడ్లు, పాఠశాలల మరమ్మతులకు రూ.528.44 కోట్లు నిధులు కేటాయించగా ఇందులో 1,055 పనులు పూర్తయ్యాయని, 104పనులు పురోగతిలో ఉన్నట్లు పీవో తెలిపారు. అదేవిధంగా ఐటీడీఏపరిధిలో 117 అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాలకుగాను రూ.500కోట్లు మంజూరు చేశామన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద 44సబ్ సెంటర్ల భవనాల నిర్మాణాలకు రూ.704లక్షలు మంజూరైనట్లు వివరించారు. ఇందులో 35పనులు పూర్తి కాగా 3పనులు పురోగతిలో ఉన్నట్లు పీవో తెలిపారు.

### ట్రైకార్

ఉమ్మడి వరంగల్ జిల్లాకు 2020-21, 2022 సంవత్సరానికిగాను 6,761 యూనిట్ల సబ్సిడీ మంజూరు అయ్యాయని, వాటిని మండలాల వారీగా విభజించి మండల అభివృద్ధి అధికారులకు పంపించి ఆన్‌లైన్‌లో పరిశీలించి ఇప్పటివరకు 3,318 యూనిట్లు మంజూరు చేశామన్నారు. సబ్సిడీ డబ్బులు త్వరలో విడుదల చేయనున్నట్లు పీవో వెల్లడించారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 3 ఇటుకల తయారీ యూనిట్లు, 4సెంట్రింగ్ యూనిట్లు, 4 కాంక్రీట్ మిక్స్, ఫుడ్ ట్రాక్ యూనిట్లు గిరిజనులకు మంజూరు చేశామని పీవో తెలిపారు.

### గిరిజన మత్స్య పారిశ్రామిక

గిరిజన రైతులకు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన మత్స్య పారిశ్రామిక సొసైటీలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 15 ఏజెన్సీ మండలాల్లో 814 చెరువులు ఉండగా 101 సొసైటీల రిజిస్ట్రేషన్ జరిగిందని, సొసైటీలకు రూ.కోటి70లక్షల 88వేల చేపపిల్లలను అందించామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద పథకం ద్వారా 7చేపల చెరువులు నిర్మించేందుకు అనుమతి మంజూరు చేశామని, 3యూనిట్లకుగాను రూ.14.8లక్షల సబ్సిడీని గిరిజనులకు విడుదల చేశామన్నారు. అదేవిధంగా గిరిజన మత్స్యకారులకు 37 బైక్‌లు, 2 ఆటోలను మంజూరు చేశామన్నారు.

### గిరి వికాసం

గిరివికాసం పథకం ద్వారా గిరిజన రైతుల పొలాల్లో నీటి వసతుల కల్పన కోసం గిరి వికాసం పథకాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకోసం గిరిజన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించామని, ఇప్పటివరకు 3,018 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. దీనికిగాను రూ.954.98లక్షల నిధులను మంజూరు చేశామన్నారు. అదేవిధంగా గిరిజన సహాయనిధి పథకం కింద 476 మందికి రూ.51.17లక్షల నిధులను అందజేశామన్నారు. గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తోందని పీవో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని పీవో పిలుపునిచ్చారు. కాగా, ఐటీడీఏలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏవో దామోదరస్వామి, ఎస్ వో రాజ్ కుమార్, డీడీ పోచం, ఈఈ హేమలత, మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జెండా పండుగలో ప్రొటోకాల్ రగడ

● బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల తోపులాట ● పోలీసుల చొరవతో సద్దుమణిగిన గొడవ
● ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జెండా ఎగురవేసిన హైస్కూల్ హెచ్ఎం



జెండా కర్రను గుంజుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు, జనవరి 26 : జాతీయ జెండాను ఎగురవేసేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ రగడ శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండా వద్ద గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసేందుకు జెండా కమిటీ నిర్వాహకులు ఎంపీపీ అంజయ్యను ఆహ్వానించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అధికారులు మాత్రమే జెండా ఆవిష్కరణ చేయాలని, బీఆర్ఎస్ నాయకులు చేయవద్దని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టడంతో ఇరువురి మధ్య వాగ్వావాదం చోటుచేసుకుంది. ఏర్పాటు చేసిన జెండాను తొలగించి కర్రను ఒకరికొకరు గుంజుకోవడం చేశారు. జాతీయ జెండా ఏర్పాటు కోసం నిర్వహణ కమిటీ రూ.20 లక్షల నిధులతో ఫెన్సింగ్, గార్డెనింగ్, సీసీకెమెరాల ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని, మేమే జెండా ఎగురవేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ అధికారులే జెండా ఆవిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు గొడవకు దిగారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరుగుతున్న జెండా వేడుకలకు అధికారులు ఎమ్మెల్యేను, ఇతర ప్రభుత్వ అధికారులను పిలవకుండా ప్రోటోకాల్ పాటించలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. వంద అడుగుల జెండాను ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తుంటే ప్రజా ప్రతినిధులను, అధికారులను పిలవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఇరు వర్గాలను హెచ్చరించారు. జెండా ఎగురవేయకుండా ఆపడం సరికాదని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం జెల్ల లక్ష్మినారాయణతో జెండా ఆవిష్కరణ చేపట్టారు. సంఘటనా స్థలానికి సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, ఆర్డీవో నర్సింహ రావు, ఇతర అధికారులు వచ్చి పరిస్థితిని సమీక్షించారు.

### ఒకే ప్రాంగణంలో రెండు జెండాలు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం లక్ష్మినారాయణ గణతంత్ర దినోత్సవ వేడుకల జెండా ఆవిష్కరించారు. అదే పాఠశాల ఆవరణలో ఉన్న వంద అడుగుల జాతీయ జెండా వద్ద ఏర్పాటు చేసిన మరో జెండాను కూడా హెచ్ఎం లక్ష్మి నారాయణ ఆవిష్కరించారు. ఒకే ప్రాంగణంలో రెండు జెండాల ఆవిష్కరణపై హెచ్ఎం లక్ష్మి నారాయణను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరించానని తెలిపారు.



జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ రవిందర్‌రావు

## డీసీసీబీ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు

హనుమకొండ టౌన్, జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను హనుమకొండలోని డీసీసీబీ హెడ్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ మార్నేని రవిందర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు జగన్‌మోహన్‌రావు, రవిరాజ, నరేందర్, సీఈవో ఎండి.వజీర్ సుల్తాన్, డీజీఎం కురువ నాయక్, ఏజీఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సీపీ చేతుల మీదుగా ఉత్కృష్ట సేవాపతకాన్ని స్వీకరిస్తున్న రమేష్

## ఒంటేరు రమేష్‌కు ఉత్కృష్ట సేవాపతకం

సీపీ అంబర్ కిశోర్ ఝా చేతుల మీదుగా స్వీకరణ

హనుమకొండ క్రైం, జనవరి 26: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఎస్‌బీ (స్పెషల్ బ్రాంచి)లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఒంటేరు రమేష్‌కు పోలీసు శాఖలో ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ఉత్కృష్ట సేవా పతకం లభించింది. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసినకాలంలో స్థానిక ప్రజలకు విశేష సేవలను అందించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేసిందుకు కాగాను ఉత్కృష్ట సేవా పతకం లభించింది. శుక్రవారం వరంగల్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా, హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ల చేతుల మీదుగా పతకాన్ని స్వీకరించారు. తనకు ఉత్కృష్ట సేవాపతకం రావడం చాలా ఆనందంగా ఉందని, తన సేవలను గుర్తించిన పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు రమేష్ తెలిపారు. రమేష్‌కు ఎస్‌బీ విభాగం అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న కిరణ్ కుమార్

## రాష్ట్రస్థాయి ఉత్తమ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా కిరణ్‌కుమార్

హనుమకొండ అర్బన్, జనవరి 26: ఔషధ నియంత్రణ శాఖ హనుమకొండ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్ కుమార్ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఔషధ నియంత్రణ శాఖ డైరెక్టర్ జనరల్ కమల్ హాసన్‌రెడ్డి చేతులమీదుగా ఉత్తమ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అవార్డును కిరణ్ కుమార్ అందుకున్నారు. విధి నిర్వహణలో కచ్చితత్వమే అవార్డు తెచ్చిపెట్టిందని పలువురు కెమిస్టులు ప్రశంసించారు.



అవార్డులు అందుకుంటున్న సిబ్బంది

## జైలు సిబ్బందికి అవార్డులు

హనుమకొండ రూరల్, జనవరి 26: వరంగల్ కేంద్ర కారాగారం నుంచి ముగ్గురు అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ప్రత్యేక అవార్డులను అందుకున్నారు. కేంద్ర కారాగార డీజీ సౌమ్యామిశ్రా వారికి అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో పరావస్తు వెంకటేశ్వరస్వామికి ఎక్స్‌లెన్స్ సర్వీస్ కింద రూ.5వేల క్యాష్ రివార్డు, డిప్యూటీ జైలర్ శెంకేసి వెంకటేశ్వర్లు ఔట్‌స్టాండింగ్ ఫెర్మామెన్స్ కింద, హెడ్‌వార్డర్ మెట్టు చంద్రమౌళి, జూనియర్ అసిస్టెంట్ టి.ప్రతిభారాణి అందుకున్నారు.







వేడుకలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి

## ఏకశిల స్కూల్‌లో గణతంత్ర వేడుకలు

ఖిలావరంగల్, జనవరి 26: జాతీయ నాయకుల అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి కోరారు. శుక్రవారం శివనగర్‌లోని ఏకశిల డీజీ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. విద్యార్థులు గాంధీ, నెహ్రూ, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, సుభాస్‌చంద్రబోస్, ఝాన్సీలక్ష్మి బాయ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, అంబేద్కర్, ఇందిరాగాంధీల వేషధారణ, ఆటపాటలతో పాఠశాలలో సందడి నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ లవకుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



ఎట్ హోం కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ , సీపీ, అడిషనల్ కలెక్టర్, ఎన్పీడీసీఎల్ సీఎండీ, జిల్లా ఉన్నతాధికారులు

## కవులు, కళాకారులకు నెలవు వరంగల్: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జనవరి 26: సమాజాన్ని జాగృత పర్చే కళలు, కవులు, కళాకారులకు నెలవు వరంగల్ అని కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జాతీయ జెండా ఎగరవేశారు. సాయంత్రం కలెక్టరేట్‌లో ఎట్ హోమ్ తేనేటి విందును నిర్వహించారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ కళాకారులు భరతనాట్యం కూచిపూడి జానపద గేయాలు ఆలపించగా ప్రత్యేక ఆకర్షణగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ పాడుస్తున్న పొద్దుమీద పోరుతెలంగాణమా అనే పాటకు నృత్యం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ మంచి నైపుణ్యం గల కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారన్నారు. కార్యక్రమంలో పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, డీసీపీ రవీందర్, ఆర్‌డీవో వాసుచంద్ర, డీపీఆర్‌వో ఆయుబ్ అలీ, వివిధ శాఖల అధికారులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దొంగతనాల కేసులో నిందితుడి అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ బోనాల కిషన్

మట్టెవాడ, జనవరి 26: వరంగల్ గిర్మాజీపేటలోని ఎల్లమ్మ, శివుడి గుడిలో ఉన్న అమ్మవారి విగ్రహాల మెడలోని బంగారు పుస్తెల దొంగతనాల కేసులో నిందితుడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఏసీపీ బోనాల కిషన్ కథనం ప్రకారం. ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో పది రోజుల క్రితం గిర్మాజీపేట శంభులింగేశ్వర స్వామి ఆలయం, ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి బంగారు పుస్తెలను సంగారెడ్డి జిల్లా బుద్దేరా గ్రామానికి చెందిన వడ్డె పోశయ్య అలియాస్ రాజు అలియాస్ రాజేశ్వరిగా గుర్తించినట్లుగా చెప్పారు. ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.పవన్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం సీసీ టీవీ ఫుటేజ్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలతో నిందితుడు వడ్డె పోశయ్య అలియస్ రాజు అలియాస్ రాజేశ్వరిని శుక్రవారం వరంగల్ బస్టాండ్‌లో పట్టుకున్నారు. రెండు దేవాలయాల నుంచి నిందితుడు అమ్మవారి మెడలలో నుంచి దొంగిలించిన సుమారు 11 గ్రాముల బరువుగల రెండు జతల బంగారు పుస్తెలు నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ నిందితుడిని కోర్టుకు తరలించారు.





వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి



శివనగర్‌లో జాతీయ జెండాకు వందన సమర్పన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



సత్యసాయి కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



కాశీబుగ్గ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న పాండురంగారావు

వరంగల్ సిటీ, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వరంగల్ పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయంలో ఆర్జేడీ కె.సత్యనారాయణరెడ్డి జెండాను ఆవిష్కరించారు. డీఈవో కార్యాలయంలో డీఈవో డి.వాసంతి జెండాను ఆవిష్కరించారు. డీఆర్‌డీఏ పీడీ ఎం.సంపత్‌రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో డీసీఎస్‌వో శివప్రసాదర్‌రెడ్డి, పౌర సరఫరాల సంస్థలో మేనేజర్ బి.సంధ్యారాణి జెండాను ఆవిష్కరించారు. రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో ఎస్ఈ జితేందర్‌రెడ్డి, నీటి సరఫరా శాఖ కార్యాలయంలో ఈఈ అంజయ్య జెండాను ఆవిష్కరించారు. వరంగల్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ బి.కిషన్ జెండాను ఆవిష్కరించగా, జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఆర్.లక్ష్మానాయక్ జెండాను ఆవిష్కరించారు. ములుగురోడ్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి, మత్స్యశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో రమేష్‌కుమార్ నాయుడు, అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో అర్పణ జెండాను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఇంచార్జీ డీఎఫ్‌వో టి.వెంకన్న, జిల్లా వ్యవసాయశాఖాధికారి కార్యాలయంలో అధికారి ఉషాదయాల్, ఐసీడీఎస్ కార్యాలయంలో ఎం.శారద, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు గంట రవికుమార్, 36వ డివిజన్ చింతల్‌లో డిప్యూటీ మేయర్ రిజ్వానషమీమ్ మసూద్ జెండాను ఆవిష్కరించారు.

- గీసుగొండ: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజుద్దిన్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామకృష్ణ, పశువైద్యశాలలో వీఎంవో డాక్టర్ రమేష్, ఐకేపీలో ఏపీఎం సురేష్, పీఏసీఎస్‌లో చైర్మన్ రడం శ్రీధర్, మొగిలిచర్ల పీఏసీఎస్‌లో చైర్మన్ దొంగల రమేష్, ఊకల్ పీఏసీఎస్‌లో వీరస్వామి, ఎలుకుర్తి పీఏసీఎస్‌లో మోహన్‌రెడ్డి, వంచనగిరి పీఏసీఎస్‌లో కొల్లూరు రవిందర్, ఆయా గ్రామాల్లో కార్యదర్శులు జాతీయజెండాలను ఆవిష్కరించారు. ధర్మారం జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్‌లో హెచ్ఎం సాంబయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అశోక్‌రావు జెండాను ఆవిష్కరించారు.
- కరీమాబాద్ : అండర్ రైల్వేగేటు ఉర్సు ప్రాంతం ఎస్సీ కాలనీలో వేల్పుగొండ నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ మరుపల్ల రవి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉర్సు శ్రీవెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో, సీఆర్‌సీ సెంటర్ సతీష్ విగ్రహం వద్ద వేడుకలను నిర్వహించారు. ఉర్సులోని అంకంవాడలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దాసి రాందేవ్ జాతీయ పతాకావిష్కరణగావించారు. అండర్ రైల్వేగేటు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో సీఐ టి.సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- మామునూరు : టీఎస్ఎస్‌పీ ఫోర్త్ బెటాలియన్‌లో పోలీసు శిక్షణ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, 43వ డివిజన్ సత్యసాయి కాలనీలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- పోచమ్మమైదాన్: ఫైడిపెల్లిలో కార్పొరేటర్ జన్ను షిబారాణిఅనిల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఎల్బీనగర్, దేశాయిపేట తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మహ్మద్‌ఆయూబ్ జెండా ఆవిష్కరించారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజుకుమారస్వామి పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరించారు.
- శంభునిపేట: 41వ డివిజన్ విశ్వనాథకాలనీలో కాలనీ అధ్యక్షుడు కర్నె రవీందర్, పలు కాలనీల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ పోశాల పద్మస్వామి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె శోభాదేవి, గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పలు కాలనీల్లో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- వరంగల్‌టౌన్: వరంగల్ చాంబర్ ఆఫ్ కార్యాలయంలో జాతీయ జెండాను చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, చాంబర్ ప్రతినిధులు మొగిలి చంద్రమౌళి, మడూరి వేదప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్ పాల్గొన్నారు. కాశిబుగ్గ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు చింత కృష్ణ ఆధ్వర్యంలో మాజీ దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధులు నల్గొండ రమేష్, మీసాల ప్రకాష్, దూపం సంపత్, అంబి సాంబరాజు, కూచన రవిందర్, దాసరి రాజేష్ పాల్గొన్నారు. పోచమ్మ మైదాన్‌లోని కార్ అడ్డాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కాంగ్రెస్ నాయకుడు బూక్యా మోతీలాల్ నాయక్ ఆవిష్కరించారు.
- ఖిలావరంగల్ : దేశానికి రాజ్యాంగ నిర్మాణం జరిగినరోజును గణతంత్ర దినోత్సవంగా దేశ ప్రజలంతా జరుపుకుంటారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 35వ, డివిజన్ శివనగర్‌లో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మధ్యకోటలో జరిగిన వేడుకల్లో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు కలెక్టర్ ప్రావీణ్యను కలిసి బొకే అందించారు. 34వ, డివిజన్ భూపెష్‌నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్ జాతీయజెండాను ఆవిష్కరించాడు. శివనగర్ టీపీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొత్తూరు రాజేష్, సతీష్, కొత్తూరు సన్నీ, గోవర్ధన్, లక్ష్మణ్, సత్యందర్, మధు, శేషాచారి పాల్గొన్నారు. 18వ డివిజన్ క్రిస్టియన్‌కాలనీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సందెల లాజర్ జాతీయ జెండాను ఆవిష్కరించాడు. శివనగర్‌లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- మట్టెవాడ: వరంగల్ ఆర్ఎన్‌టీ రోడ్డులోని వైశ్య భవన్‌లో ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో తొనుపునూరి వీరన్న, మల్యాల వీరమల్లయ్య, అల్లాడి వీరభద్రయ్య, కలువ నాగరాజు, కొండూరు శివప్రసాద్, ఐత ప్రసాద్ పాల్గొన్నారు.
- గిర్మాజీపేట : వరంగల్ రైల్వేస్టేషన్‌లో మేనేజర్ బి.బాలరాజు, ఆర్‌పీఎఫ్ ఠాణాలో సీఐ కృష్ణ, జీఆర్‌పిలో జి.నరేష్, ప్రభుత్వ ఆయుర్వేద బోధన ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహనాచారి, సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో సూపరింటిండెంట్ డాక్టర్ నిర్మలాకుమారి, సీకేఎం అనుబంధ ఉర్సు ప్రసూతి ఆస్పత్రిలో ఆర్ఎంఓ డాక్టర్ శ్యాం కుమార్, కృష్ణాకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్‌మాస్టర్ గంపా అశోక్ కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. 27వ డివిజన్ పరిధిలోని ఎల్‌విఆర్ నగర్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు మీసాల ప్రకాష్ మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి కాలనిలో స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. యాకుత్‌పురాలో కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- సంగెం: పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భరత్‌కుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి యాకయ్య, పశువైద్యశాలలో డాక్టర్ రాజు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ మధుసూదన్, కాపుల కనపర్తి ఏడీ కార్యాలయంలో ఏడీ నర్సింహరావు, సంగెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుండేటి బాబు, జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఆర్టీవో పాండురంగారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



## కాకతీయ మ్యూజికల్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

వరంగల్ కలెక్టరేట్, జనవరి 26: కాకతీయ కళలు సంస్కృతిని పెంపొందించేలా కళాకారుల సంక్షేమం కోసం కాకతీయ మ్యూజికల్ క్లబ్ నూతన కార్య వర్గం శుక్రవారం ఎన్నికైంది. ఈ అధ్యక్షుడిగా ప్రొఫెసర్ వెన్నపల్లి తిరుపతయ్య, గౌరవ అధ్యక్షుడిగా వేదాంత జగన్నాథాచార్య ఎండి సిరాజొద్దీన్, డాక్టర్ బండారి జగదీష్ బాబు, ఉపాధ్యక్షులుగా మారడోజు సదానందచారి, గుజ్జారి రమేష్‌బాబు, మహేశ్వరం ఉపేందర్, పూజా విజయ్‌కుమార్, టీవీ అశోక్‌కుమార్, కర్నకంటి పోతనాచారి, కార్యదర్శి బి.శ్రీమన్నారాయణ, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు రఘుపతి నేత ఎన్నికయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



భిక్షపతి (ఫైల్)

మామునూరు, జనవరి 26 :వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి మామునూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మన్నె భిక్షపతి (68) అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలియగానే మృతుడి బంధువులు, స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చి సంఘటనా స్థలంలో బోరున విలపించారు. మామునూరు ఎస్ఐ కృష్ణవేణి అందించిన సమాచారం ప్రకారంగా మామునూరు గ్రామానికి చెందిన భిక్షపతి ఉదయం ఇంటి నుంచి రోడ్డు వద్దకు టీ తాగడానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టినట్లు చెప్పారు. భిక్షపతి మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం వరంగల్ ఎంజీఎం అస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు. భిక్షపతి గ్రామంలోనే ఎలతనం (మస్కూరీ) పని చేసే వాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య ఉప్పలమ్మతోపాటుగా నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నట్లు మృతుడి బంధువులు చెప్పారు.

## రైతు, కార్మిక సంఘాల నిరసన

గిర్మాజీపేట, జనవరి 26: ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనగా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం రైతు, కార్మిక సంఘాలు వేరువేరుగా నిరసన ర్యాలీలు నిర్వహించాయి. సంయుక్త కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా కన్వీనర్ రాచర్ల బాలరాజు ఆధ్వర్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి మొదలైన వాహన ర్యాలీ వరంగల్ హెడ్‌పోస్టాఫీసు, వరంగల్ చౌరస్తా, జేపీఎన్ రోడ్డు, మండిబజార్ మీదుగా పోచమ్మ మైదాన్ వరకు సాగింది. పోచమమ్మమైదాన్ సెంటర్ జరిగిన సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ గోనే కుమారస్వామి, జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు, వీరగోని శంకరయ్య,కుసుంబ బాబురావు,రాచర్ల బాలరాజు,సోమిడి శ్రీనివాస్, భూక్య సమ్మయ్య, ఈర్లపైడి,చిర్ర సూరిలు కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను విమర్శించారు. రైతాంగ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16 వరకు ఇంటింటికి కరపత్రం పంపిణీ చేసి ప్రజలకు వివరించాలని రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల నాయకులు ఇస్మాయిల్, కృష్ణారెడ్డి, ఓదెల రాజన్న, మంద రవి, కుమరస్వామి, నగేష్, కృష్ణా, గణేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మోటార్ సైకిల్ ర్యాలీ...**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆల్ ట్రేడ్ యూనియన్స్ వరంగల్ జిల్లాశాఖల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి ఎంజీఎం సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి పుల్ల రమేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నర్ర ప్రతాప్‌లు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు.



## ప్రజా పాలనలో పారదర్శకత

5వ పేజీ తరువాయి

చేపట్టడం జరిగింది. జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటూ సహకరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖకు శాసన మండలి ఉప సభాపతి, నగర మేయర్ గుండు సుధారాణి, జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**పోలీసుల గౌరవ వందనం..**

ఖిలావరంగల్ ఖుష్‌మహల్ మైదానంకు ఉదయం 9 గంటలకు చేరుకున్న కలెక్టర్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లాప్రజల నుద్దేశించి కలెక్టర్ ప్రసంగించి జిల్లాలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానోత్సవం చేశారు. తర్వాత వివిధ శాఖలకు చెందిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, డీసీపీ, ఏసీపీ, ఆర్‌డీవో వాసుచంద్ర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**హాజరుకాని ప్రజా ప్రతినిధులు..**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, రాజ్యసభ సభ్యులు, మేయర్, జడ్పీ చైర్‌పర్సన్, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు ఎవరు కూడా హాజరు కాలేదు. జిల్లాకు సంబంధించి ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధుల తోపాటు స్వచ్ఛంద సంస్థల వారు కూడా ఎవరు హాజరు కాలేదు.

## ఉత్తములకు అవార్డులు

ఖిలావరంగల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో శుక్రవారం ఉత్తమ ఉద్యోగులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కలెక్టర్ వాటిని అందించారు.



రాంరెడ్డి చీఫ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ | నర్సింహమూర్తి జీఎం ఇండస్ట్రీస్ | అయుబ్ డీపీఆర్వో | చంద్రశేఖర్ సూపరింటెండెంట్ ఎంజీఎం | అప్పిరెడ్డి డీవీవో | విశ్వనారాయణ సూపరింటెండెంట్ కలెక్టరేట్ | రంజిత్ డీటీ | పవన్ కుమార్ డీటీ | ఆసిఫ్ ముస్తాపా సీ.అసిస్టెంట్ | శ్రీధర్ సీసీ



సురేందర్ ఆఫీస్ సబార్డినేట్ | క్రాంతికుమార్ సీఐ | రవి కుమార్ పీసీ | అరుణ పీసీ | విజయ్ కుమార్ పీసీ | పూర్ణ చందర్ పీసీ | యాకమ్మ పీసీ | ప్రవీణ్ కుమార్ ఎస్సై | సురేష్ అడిషనల్ డీసీపీ | రాజు ఎస్సై | ఆనంద్ హెడ్ కానిస్టేబుల్ | డాక్టర్ మమత | కృష్ణ ప్రసాద్ జూ.అసిస్టెంట్ | ఇరుప సుధాకర్ ఏఆర్ కానిస్టేబుల్



## మృతుల కుటుంబాలకు పరామర్శ

దుగ్గొండి, జనవరి 26 : మండలంలోని చలపర్తిలో మృతి చెందిన మాజీ సర్పంచ్ అనగొని రమాదేవి, ఉల్లేరావు సూరయ్య, గుండెబోయిన దీత్రిక, దేశాయిపల్లిలో మృతి చెందిన లాసాని కిషన్ కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి పరామర్శించారు. శివాజీనగర్‌లో బోరగాని శ్రీనివాస్ మృతి చెందగా సందర్భించి మృతదేహానికి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసి డెంట్ ఒలిగె నర్సింగరావు, సాంబయ్య తదితరులు ఉన్నారు.



మాజీ సర్పంచ్ రమాదేవి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దొంతి

## రేపు నెక్కొండలో వడుప్సా జిల్లా సమావేశం

• హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే దొంతి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున్‌రెడ్డి

నెక్కొండ, జనవరి 26 : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు సమష్టిగా కృషిచేయాలని వడుప్సా జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న వడుప్స జిల్లా స్థాయి సమావేశం నెక్కొండలో జరుగుతుందన్నారు. జిల్లాలోని 200 పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వంతో సమన్వయంచేసి వాటి పరిష్కారానికి సంఘం తమ వంతు కృషి చేస్తుందన్నారు. నెక్కొండలోని విద్యోదయ హై స్కూల్ అవరణలో జరిగే సమావేశానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరవుతారన్నారు. సమావేశంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి నాసం సూర్యనారాయణ, ఉధ్యక్షుడు వంగల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి కొడూరి అశోక్ పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి పాఠశాలకు రూ.20 వేల ఆర్థిక సాయం

చెన్నారావుపేట, జనవరి 26 : మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ 20 వేల ఆర్థిక సాయంను శుక్రవారం అందించారు. ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ అంకూస్ అలీ జ్ఞాపకార్థం కుమారుడు హఫీజ్ విద్యార్థుల క్రీడల కోసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత రంగంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ, సర్పంచ్ శ్రీదర్‌రెడ్డి, మాధవి, బాలాజీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌ను కలిసిన కొండేటి



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట, జనవరి 26: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ శుక్రవారం జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌ను శాలువ కప్పి సన్మానించారు. అనంతరం కొండేటి శ్రీధర్‌కు కె.లక్ష్మణ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యమంలో మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్, నందు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

నెక్కొండ: జనవరి 26 : నెక్కొండ మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బి.వేణు, ఉపాధ్యక్షుడు బి.ఏకాంబ్రం, కార్యదర్శి బి. దేవేందర్, కోశాధికారి ఎం.వినోద్, సభ్యులు దొనికన రాజేందర్, తాటిపాముల వెంకటేశ్వర్లు, కూడికాల రఘువీర్, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లబెల్లి, జనవరి 26 : మండలంలోని కొండాలై పల్లి గ్రామానికి చెందిన కొలగాని సంపత్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడని స్నేహితులు తెలిపారు. సంపత్ కుటుంబ పరిస్థితికి చలించిన తోటి 10వ తరగతి (1998)బ్యాచ్ స్నేహితులు శుక్రవారం సంపత్ భార్యకు రూ.26వేల ఆర్థికసాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కుసుంబ రఘుపతి, పోడేటి శ్యాంబాబు, నాతి రాజేందర్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం



క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి



వర్ధన్నపేటలో జండా ఎగురవేస్తున్న ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు



కొంకపాక పాఠశాలలో విద్యార్థులకు సామగ్రిని అందిస్తున్న ఎన్ఆర్ఐ దంపతులు

నర్సంపేట, జనవరి 26 : నర్సంపేట డివిజన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగాలు మరువ లేనివని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రజల కిచ్చినహామీలను అమలు చేయడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు, కౌన్సిలర్లు, బత్తిని రాజేందర్, వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయ్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో కృష్ణకుమారి, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి సాయికుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్‌కుమార్, న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ నాయిని వెంకటస్వామి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివ ప్రసాద్. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఏసీపీ తిరుమల్, వ్యవసాయ మార్కెట్‌లో కార్యదర్శి ప్రసాద రావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శ్రీనివాస రావు, ఆర్టీసీ డిపోలో మేనేజర్ ప్రసూనలక్ష్మి, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ గోపాల్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. జనతా గ్యారేజ్ ట్రస్టు కార్యాలయంలో చైర్మెన్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, ఆర్య వైశ్య సంఘంలో మండల అధ్యక్షుడు శింగిరికొండ మాధవశంకర్, మాంటిస్సోరి పాఠశాలలో చైర్మన్ ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఎర్ర ఊర్మిళ, విజ్‌డమ్ పాఠశాలలో కరస్పాండెంట్ జహగీర్, డైరెక్టర్ జావెద్, సిద్దార్థ కళాశాలలో గోగుల ప్రభాకర్‌రెడ్డి, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో హెచ్ఎం, ప్రిన్సిపాల్స్, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, పార్టీ నాయకులు నల్ల మననోహర్‌రెడ్డి, రామారావు, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి జాతీయ జెండాను ఎగుర వేశారు. బీజేపీ కార్యాలంలో బాల్నె జగన్. వడ్డెపెల్లి నర్సింహరాములు. సమన్వయ సమితి కార్యాలయం వద్ద అధ్యక్షు రాలు చిలువేరు రజనీభారతి సమితి సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

• నర్సంపేట టౌన్ : మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహేశ్వరంలోని మదర్సా దారులు మహబూబియా పాఠశాలలో టీజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మదర్స్ నాజిమ్ మహ్మద్ నోమాఆన్‌హఫీజ్, అబ్దుల్ ఖయ్యూం పాల్గొన్నారు.మహేశ్వరంలోని ప్రభుత్వం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ షేక్ ఇసాక్అలీ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

• వర్ధన్నపేట : గణతంత్ర దినోత్సవాన్ని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ రఘుచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యలక్ష్మీ, మునిసి పాలిటీలో కమిషనర్ జోనా, రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, రాజీవ్ విగ్రాహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిమ్మాని శేఖర్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించా రు.వర్ధన్నపేట పట్టణంలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

• వర్ధన్నపేట రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించాయి. అయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనైతం జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ఉప్పరపెల్లిలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, పీఈటీ వీరస్వామి ఆధ్వర్యంలో యోగా విన్యాసాలు చేయించారు. కార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు జీపీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

• నెక్కొండ: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నెక్కొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీపీ జా టోతు రమేశ్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రాజ్‌కుమార్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ యమునారెడ్డి, ఎమ్మార్సీ ఎదుట ఎంఈఓ రత్నమాల, నెక్కొండ పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ మారం రాము, రెడ్లవాడ పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ జలగం సంపత్‌రావు, సూరుపల్లి పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ ఘంటా దామోదర్‌రెడ్డి, ఏవో కార్యాలయం ఎదుట ఎవో నాగరాజు, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై జాన్‌పాషా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం ఎదుట అధ్యక్షుడు గటిక మల్లయ్య, ఫోటో స్టూడియో అసోసియేషన్ కార్యాలయం ఎదుట అధ్యక్షుడు వేణు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, ఆటో యూనియన్లు, అంబేద్కర్ యువజన సంఘాల కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని మండలంలోని టేకులకుంటతండా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను గ్రామ సర్పంచ్ మాలోతు విజయప్రతాప్‌సింగ్ పంపిణీచేశారు. ఉపసర్పంచ్ పరమేశ్వర్, వంశీ, అనిల్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• ఖానాపురం : గణతంత్ర దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమనవాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బొంగు మాధవ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, జీపీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమాఉపేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ యడ్ల జగన్మోహన్‌రెడ్డి, వేములపల్లి వెంకటప్రసాదరావు, పరుచూరి రత్నాకర్‌రావు, ఒల్లెపు శ్రీను, ముస్తఫా, సాంబయ్య, పార్వతి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

• దుగ్గొండి : మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మండల ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ, పాఠశాలలు, గ్రామాల్లో యూత్ క్లబ్ వారు, రాజకీయ పార్టీ నాయకులు జాతీయ జెండాలు ఎగురవేశారు. పోలీసు స్టేషన్‌లో సీఐ పుల్యాల కిషన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహసీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ రవిచంద్రారెడ్డి, బ్యాంక్ ఎదుట ప్రవీణ్‌కుమార్, పాఠశాలలో హెచ్ఎం రామస్వామి జాతీయ జెండాలు ఎగురవేశారు.

• చెన్నారావుపేట : మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి, జీపీ కార్యాలయంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై పస్తం శ్రీనువాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరోజ, చెన్నారావుపేట సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, అమీనాబాద్‌లో సర్పంచ్ సిద్దెన రమేష్, లింగాపురంలో సర్పంచ్ తప్పట రమేష్, సొసైటీలో చైర్మన్ మురహరి రవి, సిద్దార్థ గురుకుల విద్యాలయంలో విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, జాగృతిలో హెచ్ఎం గోదాదేవి, ఐకేజీ కార్యాలయంలో ఏపీఎం ఈశ్వర్, కస్తూర్బాలో ఎస్‌వో జ్యోతి, జీపీ కార్యాలయాల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు, అంగన్‌వాడీ సెంటర్లల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే సిద్దార్థ గురుకులంలోని విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేష ధారణ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య గౌడ్, అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

• రాయపర్తి : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. రాయపర్తి తహసీల్దార్ కార్యాయంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో ఆఫీసులో కిషన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విజయ్ కుమార్, ఏవో కార్యాలయంలో వీరభద్రం, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. మండలంలోని కొత్తూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీషర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

• పర్వతగిరి : భారత గణతంత్ర దినోత్సవాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటస్వామి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీరభద్రరావు, సొసైటీ కార్యాలయంలో చైర్మెన్ మనోజ్ గౌడ్, కాంగ్రెస్‌పార్టీ జెండా గద్దె వద్ద మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో హెచ్ఎంలు జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులను తహసీల్దార్ వెంకటస్వామి అందించారు. ఉత్తమ ఉద్యోగుల అవార్డులు పొందిన ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీవో శ్రీనివాసులును పలువురు అభినందించారు.

అలాగే మండలంలోని కొంకపాకకు చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ పేరాల పద్మావతి-సుధాకర్ రావు దంపతులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.70వేల విలువగల లైబ్రరీ టేబుల్స్ అల్మారా, రాక్స్, కుర్చీలు, కుట్టుమిషన్, విద్యార్థులకు షూస్, లైబ్రరీ బుక్స్‌తోపాటు రూ.10వేలు స్కాలర్‌షిప్స్ రూపంలో శుక్రవారం అందించారు. గతంలో రూ.80లక్షలతో పాఠశాల బిల్డింగ్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు ఆడిటోరియానికి చెందిన వస్తువులను బహూకరించారు. ఎన్ఆర్ఐ దంపతులను సర్పంచ్ వర్కాల రమేష్, హెచ్ఎం భిక్షపతి,ఎస్ఎంసీ చైర్మన్ లింగయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ శర్మ, వెంకటరామనర్సయ్య, కోతుల కుమారస్వామి, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, రవీనా, లలిత, మమత, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

• నల్లబెల్లి: మండలంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ల్లో, తహసీల్దార్ కార్యాలయం వద్ద, ఎంపీడీవో కార్యాలయం వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అలాగే అన్ని పాఠశాలల్లో కూడా జాతీయ జెండాను ఎత్తి, సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బొనగాని రాజేష్, ఎస్సై నైనాల నగేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నర్సంపేట కోర్టులో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి సాయికుమార్



ఖానాపురం జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్



నల్లబెల్లిలో పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న పోలీసులు



రాయపర్తి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చెన్నారావుపేటలో జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్ సత్యనారాయణరెడ్డి



టేకులకుంటలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయ

## ప్రజా పాలనలో పారదర్శకత

(5వ పేజీ తరువాయి)

చేపట్టడం జరిగింది. జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటూ సహకరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖకు శాసన మండలి ఉప సభాపతి, నగర మేయర్ గుండు సుధారాణి, జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**పోలీసుల గౌరవ వందనం..**

ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ మైదానంకు ఉదయం 9 గంటలకు చేరుకున్న కలెక్టర్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లాప్రజల నుద్దేశించి కలెక్టర్ ప్రసంగించి జిల్లాలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానోత్సవం చేశారు. తర్వాత వివిధ శాఖలకు చెందిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా, డీసీపీ, ఏసీపీ, ఆర్డీవో వాసుచంద్ర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**హాజరుకాని ప్రజా ప్రతినిధులు..**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, రాజ్యసభ సభ్యులు, మేయర్, జడ్పీ చైర్‌పర్సన్, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు ఎవరు కూడా హాజరు కాలేదు. జిల్లాకు సంబంధించి ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులతోపాటు స్వచ్ఛంద సంస్థల వారు కూడా ఎవరు హాజరు కాలేదు.

## ఉత్తములకు అవార్డులు

ఖిలావరంగల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో శుక్రవారం ఉత్తమ ఉద్యోగులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కలెక్టర్ వాటిని అందించారు.



రాంరెడ్డి చీఫ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ | నర్సింహమూర్తి జీఎం ఇండస్ట్రీస్ | అయుబ్ డీపీఆర్వో | చంద్రశేఖర్ సూపరింటెండెంట్ ఎంజీఎం | అప్పిరెడ్డి డీఐవో | విశ్వనారాయణ సూపరింటెండెంట్ కలెక్టరేట్ | రంజిత్ డీటీ | పవన్ కుమార్ డీటీ | ఆసిఫ్ ముస్తాపా సీ.అసిస్టెంట్ | శ్రీధర్ సీసీ



సురేందర్ ఆఫీస్ సబార్డినేట్ | క్రాంతికుమార్ సీఐ | రవి కుమార్ పీసీ | అరుణ పీసీ | విజయ్ కుమార్ పీసీ | పూర్ణ చందర్ పీసీ | యాకమ్మ పీసీ | ప్రవీణ్ కుమార్ ఎస్సై | సురేష్ అడిషనల్ డీసీపీ | రాజు ఎస్సై | ఆనంద్ హెడ్ కానిస్టేబుల్ | డాక్టర్ మమత | కృష్ణ ప్రసాద్ జూ.అసిస్టెంట్ | భాస్కర్ గన్‌మెన్